

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 222 | పేజీలు 13 | వెల 4/- | గురువారం 31 జూలై 2025




## సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్

***4 రోజులు..26 కార్యక్రమాలు..***

***ఒకటే లక్ష్యం ఏపీ అభివృద్ధి : సీఎం***

- గ్లోబల్ పెట్టుబడులకు ఏపీ ఓ కొత్త గమ్యం
- విశాఖ పెట్టుబడి సదస్సుకు ఆహ్వానం
- అంతర్జాతీయ హాజరుకి తలుపులు తెరిచిన చంద్రబాబు
- భవిష్యత్ భారత అభివృద్ధికి మోడల్‌గా ఏపీ
- సింగపూర్ సంస్థలకు సీఎం వివరణ
- తెలుగు డయాస్పోరా జై సీబీఎన్ నినాదాలతో వీడ్కోలు
- పాత వైఫల్యాలను అధిగమించి, సింగపూర్‌తో సంబంధాలను పునర్నిర్మించిన నేత
- బిడదారి హౌసింగ్ నుంచి టువాస్ పోర్ట్ వరకూ.. అభివృద్ధి నమూనాలపై అధ్యయనం
- సింగపూర్ నుంచి ఏపీకి చేరుకున్న సీఎం చంద్రబాబు



నాలుగు రోజుల సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని అమరావతి చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికిన సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ నేతలుతంత

## పెట్టుబడులతో రండి..

# ఏపీ అభివృద్ధికి తోడ్పడండి!

- ప్రాంతాల వారీగా పెట్టుబడి అవకాశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సింగపూర్ పర్యటనలో దిగ్గజ సంస్థలతో సీఎం వరుస భేటీలు
- రియల్ ఎస్టేట్, ఐటీ, గ్రీన్ బిల్డింగ్స్‌పై కెపిటాల్యాండ్ ఆసక్తి
- వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి 'డాల్ఫిన్ సిటీ', 'బొటానికల్ గార్డెన్' ప్రణాళికలు
- డిఫెన్స్, డ్రోన్ టెక్నాలజీ, ఎయిర్ కారిడార్‌పై ఎస్ఎంబిసి మద్దతు
- ఎంఎస్ఎంఈల అభివృద్ధికి టెమసెక్ భాగస్వామ్యం
- అభివృద్ధికి అంతర్జాతీయ మద్దతు



సింగపూర్ పర్యటనతో కీలక మైలురాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు... ప్రపంచ దిగ్గజ కంపెనీలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా చేసేందుకు ముందడుగు వేశారు. పెట్టుబడులు, టెక్నాలజీ, పర్యావరణ, డిఫెన్స్ రంగాల్లో ఏపీకి విస్తృత అవకాశాలున్నాయని వివరించారు.

- ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశం
- చివరి రోజున దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు

## లోకేష్ సింగపూర్ పర్యటన..

# పెట్టుబడుల పునాది!



- విశ్వాసానికి మరో పేరు - లోకేష్!
- పరిశ్రమల్లో నమ్మకాన్ని నింపిన లోకేష్
- ఏపీకి గ్లోబల్ అటెన్షన్
- ఏపీ బ్రాండ్‌కు గ్లోబల్ గుర్తింపు
- 35 సమావేశాలతో సింగపూర్ టూర్ సక్సెస్
- స్వదేశానికి బయలుదేరిన యువనేత

## సింగపూర్ టూర్ విజయవంతం.. పరిశ్రమల్లో నమ్మకం నింపిన మంత్రి లోకేష్

సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ అక్కడి పరిశ్రమలు, టెక్ దిగ్గజాలుతో 35కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఇన్ఫినియన్ తదితర సంస్థలతో పెట్టుబడులపై చర్చించారు. పరిశ్రమలకు అనుకూల వాతావరణం, వేగవంతమైన అనుమతులు, ప్రోత్సాహకాలు ఉన్నాయని వివరించి, నమ్మకాన్ని కలిగించారు. ప్రవాస భారతీయులకు "ఏపీ బ్రాండ్ అంబాసిడర్లు"గా మారాలంటూ పిలుపునిచ్చారు. పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి తిరిగొచ్చారు.






# డ్రగ్స్‌కు యువత చెక్ పెట్టాలి



- మత్తు పదార్థాల ముప్పు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన
- సామాజిక బాధ్యతతో నడిచే యువత కోసం 'ప్రజానాడి' పిలుపు



# పెట్టుబడులతో రండి..

# ఏపీని అభివృద్ధి పథంలోకి నడిపించండి!

## - ప్రాంతాల వారీగా పెట్టుబడి అవకాశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- సింగపూర్ పర్యటనలో దిగ్గజ సంస్థలతో సీఎం వరుస భేటీలు
- రియల్ ఎస్టేట్, ఐటీ, గ్రీన్ బిల్డింగ్స్‌పై కెపిటాల్యాండ్ ఆసక్తి
- వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి 'డాల్ఫిన్ సిటీ', 'బొటానికల్ గార్డెన్' ప్రణాళికలు
- డిఫెన్స్, డ్రోన్ టెక్నాలజీ, ఎయిర్ కారిడార్‌పై ఎస్ఎంబిసి మద్దతు
- ఎంఎస్ఎంఈల అభివృద్ధికి టెమసెక్ భాగస్వామ్యం
- అభివృద్ధికి అంతర్జాతీయ మద్దతు
- ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశం
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు



**సింగపూర్, జులై 30(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో




ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

### డాల్ఫిన్ సిటీ.. బొటానికల్ గార్డెన్

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక  పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-ఎస్ఎంబిసి మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

### ఎంఎస్ఎంఈలు.. ఏపీఐఐసీ.. జాయింట్ వెంచర్లు

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు.
ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్

## - 4 రోజులు.. 26 కార్యక్రమాలు.. ఒకటే లక్ష్యం ఏపీ అభివృద్ధి : సీఎం

- గ్లోబల్ పెట్టుబడులకు ఏపీ ఓ కొత్త గమ్యం
- విశాఖ పెట్టుబడి సదస్సుకు ఆహ్వానం
- అంతర్జాతీయ హాజరుకి తలుపులు తెరిచిన చంద్రబాబు
- భవిష్యత్ భారత అభివృద్ధికి మోడల్‌గా ఏపీ
- సింగపూర్ సంస్థలకు సీఎం వివరణ
- తెలుగు డయాస్పోరా జై సీబీఎన్ నినాదాలతో వీడ్కోలు
- పాత వైఫల్యాలను అధిగమించి, సింగపూర్‌తో సంబంధాలను పునర్నిర్మించిన నేత
- బిడదారి హౌసింగ్ నుంచి టువాస్ పోర్ట్ వరకూ.. అభివృద్ధి నమూనాలపై అధ్యయనం
- సింగపూర్ నుంచి ఏపీకి చేరుకున్న సీఎం చంద్రబాబు





**సింగపూర్, జూలై 30(ఎల్లో సింగం):** పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు.

సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

### నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

### ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా

మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్‌కు తరలివచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకొని, శంషాబాద్ విమానాశ్రయం నుంచి  వెంటనే బయల్దేరి బుధవారం రాత్రికే విజయవాడ  చేరుకున్నారు.











## లోకేష్ సింగపూర్ పర్యటన..

# పెట్టుబడుల పునాది!

### - విశ్వాసానికి మరో పేరు - మంత్రి లోకేష్!

**- పరిశ్రమల్లో నమ్మకాన్ని నింపిన లోకేష్**
**- ఏపీకి గ్లోబల్ అటెన్షన్**
**- ఏపీ బ్రాండ్‌కు గ్లోబల్ గుర్తింపు**
**- 35 సమావేశాలతో సింగపూర్ టూర్ సక్సెస్**
**- స్వదేశానికి బయలుదేరిన యువనేత**



**సింగపూర్, జూలై 30(ఎల్లో సింగం) :** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం స్వరాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేష్ కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఎపి బ్రాండ్ ఇమేజ్ ను ఇనుమడింపజేసింది. నాలుగురోజుల పర్యటనలో సిఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జి టు జి (గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4సైట్ విజిట్లు, రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేష్ హాజరయ్యారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాసభారతీయుడి మొదలు... ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది. ఈనెల 27వతేదీన తొలిరోజు ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఎపి బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేష్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది. 4రోజుల పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవిపి సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డిటిడిఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఫలవంతమైన చర్చలు జరిపారు.

ఏపీలో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఎపిలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేష్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండోరోజు ఎపి-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్ లో మంత్రి లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ఏపీలో మైక్రోసాఫ్ట్ టెక్ జోన్

- **మైక్రోసాఫ్ట్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి బృందం**
- **2026లో అమరావతిలో హ్యాకథాన్.. మైక్రోసాఫ్ట్‌తో ప్రణాళిక**
- **తెలుగుటెక్ టాలెంట్‌తో డిజిటల్ పరివర్తనకు అవకాశం**
- **ప్రపంచ ఐటీ రంగంలో 25% మంది తెలుగువారు**





**సింగపూర్, జూలై 30(ఎల్లో సింగం):** రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్ లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ ఎఐ గోస్టోర్ లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారు పరిశ్రమల్లో ఎఐ వినియోగ దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ కేంద్రాలను IBM, Dell వంటి కీలకమైన Microsoft కస్టమర్లు, ప్రభుత్వ రంగ సంస్థలు టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఉపయోగిస్తున్నాయని తెలిపారు. IBM-Microsoft ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రత్యేకంగా క్లయింట్‌లకు Azure, Copilot వంటి సాంకేతికతలను ఉపయోగించి AI-ఆధారిత వ్యాపార పరిష్కారాలను చూపడంలో సహకరిస్తుందని చెప్పారు. అనంతరం ఎక్స్ పీరియన్స్ సెంటర్ చాంబర్ లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సిటిఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

**క్వాంటమ్ వ్యాలీలో హ్యాకథాన్ నిర్వహించండి**

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జనరేటివ్ ఎఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఎపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ జోన్/టెక్నాలజీ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలోని అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణుల సమూహాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి, USAలోని భారతీయ ఐటీ శ్రామిక శక్తిలో 25% కంటే ఎక్కువ మంది తెలుగు సమాజం నుండి వచ్చారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌లో అజూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించడానికి మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యాన 2026లో హ్యాకథాన్‌ను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ AI, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన IT వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఎపిలోని టాలెంట్ పూల్ ను ఉపయోగించుకోవాలని సూచించారు.

**ఇన్ఫినియన్ సెమీకండక్టర్స్ యూనిట్ సందర్శన**

అనంతరం మంత్రి లోకేష్ బృందం ఇన్ఫినియన్ సెమీ కండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించింది. ఈ సందర్భంగా ఇన్ఫియన్ ప్రెసిడెంట్, ఎండి సిఎస్ చువాతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో ఈఎంసిలు లేదా పారిశ్రామిక పార్కులలో సెమీ కండక్టర్స్ తయారీ (బ్యాక్ ఎండ్/ అసెంబ్లింగ్, టెస్టింగ్)కి అనుబంధంగా ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. పవర్ మాడ్యూల్స్, ఇన్వర్టర్లు, BMS వ్యవస్థలను రూపొందించడానికి స్థానిక EV పర్యావరణ వ్యవస్థ ప్రధాన సంస్థలతో భాగస్వామ్యం వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం EV తయారీ యూనిట్లకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఇందుకు తిరుపతి శ్రీ సిటీ, అనంతపురం, కృష్ణా జిల్లా వంటి క్లస్టర్లలో OEM (Original Equipment Manufacturer)లు ఆసక్తిగా ఉన్నారు. ఇంజనీర్లు, టెక్నీషియన్ల శిక్షణ కోసం సెమీ కండక్టర్ స్కిల్ అకాడమీ ఏర్పాటుచేయ్యడానికి ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# ఏపీలో సెమీ కండక్టర్ల విప్లవానికి శ్రీకారం!

## - ఐవిపి సెమీ ఫౌండర్ రాజా మాణిక్కంతో మంత్రి లోకేష్ భేటీ

- **ఏపీ ఎంఎస్ఎంఈలకు అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలు**
- **చిప్ డిజైన్ మరియు పరికరాల తయారీలో ఎపికి కీలక పాత్ర కల్పించేందుకు మంత్రి లోకేష్ ప్రణాళిక**
- **పారిశ్రామిక ప్రోత్సాహకాలతో కొత్త ఆవిష్కరణలకు నాంది**
- **డిటిడిఎస్ సిఇఓ చక్రవర్తితో భేటీలో ప్రాంతీయ సహకారం పై దృష్టి**




**సింగపూర్, జూలై 30(ఎల్లో సింగం):** ఐవిపి సెమి ఫౌండర్ రాజా మాణిక్కంతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ పరికరాల తయారీ కేంద్రం లేదా చిప్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర పారిశ్రామిక క్లస్టర్‌లలో అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఐవిపి సెమీ పర్యావరణ వ్యవస్థ-నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి పార్ట్ సరఫరాదారులుగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ లకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో తమిళనాడుకు పొరుగున ఉన్న ఎపి ప్రాంతీయ సహకారాన్ని తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజా మాణిక్కం తెలిపారు.

### డిటిడిఎస్ సిఇఓ చక్రవర్తితో భేటీ

డిటిడిఎస్ గ్రూప్ సిఇఓ బిఎస్ చక్రవర్తితో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డిటిడిఎస్ పర్యావరణ వ్యవస్థ నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ప్రాంతీయ సహకారాన్ని గుర్తించి తమిళనాడుతోపాటు ఎపి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# విశాఖలో గ్రీన్ డేటా సెంటర్లకు అనుకులం!

- **క్యాపిటాల్యాండ్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ**
- **పునరుత్పాదక శక్తి, గ్లోబల్ సెంటర్లపై చర్చ**

**సింగపూర్, జూలై 30(ఎల్లో సింగం):** క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టిమెంట్స్ (CLI) సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. CLI స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు.

సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటీ/సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయండి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# డ్రగ్స్‌కు యువత చెక్ పెట్టాలి

## - మత్తు పదార్థాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన

**మంగళగిరి, జూలై 30(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై చీరావూరు జడ్పీ హై స్కూల్, జడ్పీ హై స్కూల్ తాడేపల్లిలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు.

అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేస్తాం: మంత్రి కొలుసు

- **బీటీపీ కాలువ పనులు తన స్వంత నిధులతో చేపట్టిన ఎమ్మెల్యే అమిలినేని**
- **వైసీపీ ప్రభుత్వం బటన్ల పాలనతో అప్పుల ఊబిలో రాష్ట్రం -మంత్రి తీవ్ర విమర్శ**
- **రాబోయే రోజుల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి గారితో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుతో బటన్లు నొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని నేడు ఆ అప్పుల ఊబి నుంచి బయట పడేయడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరో వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని, గత ఐదేళ్లు రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రిగా ఉండి కనీసం తాగు సాగునీరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, లేకేజీ అవుతున్న గేట్ల మరమ్మత్తులు కూడా చేయించలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారని. త్వరలోనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటాని హామీ ఇచ్చారు..గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా నీటి ప్రాజెక్ట్ లను నిర్వీర్యం చేశారని అందువల్లే బీటీపీ ప్రాజెక్ట్ కూడా అలానే ఆలస్యం అవుతోందని తన స్వంత నిధులతో బీటీపీ కాలువ పనులు చేస్తున్నారని తెలిపారు.. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాపిరి దగ్గర వరకు నీళ్లు వస్తున్నా మిగిలిన ఒకటిన్నర కిలోమీటర్ కాలువ తవ్వకపోవడంతో చాపిరి చెరువుకు నీళ్లు రాకుండా ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు తిరిగి కాలువ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రైతులు కూడా సహకరిస్తే త్వరలోనే పనులు పూర్తి చేసి చెరువుకు నీళ్లు తీసుకువస్తామన్నారు.. మన ప్రాంతంలో గతంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది లబ్ది దారులకు ఇల్లు రాకుండా పోతున్నాయని వాటిని మంత్రి గారి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి కూడా లబ్ది పొందెల చూస్తామని తెలిపారు..చాపిరి పంచాయతీకి గతంలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నోచుకోలేదని నేడు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు..ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి ఇచ్చాం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నాం, అదే నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వబోతున్నామని తెలిపారు.. రాబోవు రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు..





## ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

- **ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఏపీటీడీసీ ఎగ్జిబిషన్ ఏర్పాటు..తద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం**
- **నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్..తద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని నమ్మకం**
- **వివరాలు వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



అమరావతి, జూలై 30 (ఎల్లో సింగం)
కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాస్కి పథకం క్రింద వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 78 కోట్లతో చేపట్టనున్న ప్రతిష్టాత్మక గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలులో మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ జమ్మలమడుగులో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం మధ్యాహ్నం గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తద్వారా అక్కడున్న ఔత్సాహికపెట్టుబడిదారులను,పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించి పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతేగాక నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం కమిటీకి ఛైర్మన్ గా మంత్రి లోకేష్, ఇతర సభ్యుల్లో తాను ఒకడినని తెలిపారు. తద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించనున్నామన్నారు. ఈ నేపథ్యంలో టూరిజం సెక్టార్ లో కొత్త పెట్టుబడులు తీసుకురావడానికి పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ఉపకరిస్తుందన్నారు. ఏపీలో గతంలో సీఎం చంద్రబాబునాయుడు హయాంలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ప్రతి ఏటా జరిగేదని గుర్తుచేశారు. వైజాగ్ లో జరిగిన అనేక సమ్మిట్ లలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సీఎం చంద్రబాబునాయుడు సహకారహస్తాన్ని అందుకొని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఏనాడు కూడా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధానాన్ని అవలంభించలేదన్నారు. పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్న ఆలోచన చేయలేదన్నారు. ఏదో మొక్కుబడిగా ఒకసారి సమావేశం నిర్వహించి మమ అనిపించారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మళ్లీ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లపై దృష్టి పెట్టారని ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తాయని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
ఈనెల బొబ్బిలి పట్టణంలో పోలీసు డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో సంకల్పం అనే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించి, విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం మరియు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించినందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మరియుమత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించినందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మరియు వారి సిబ్బందిని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



## పండగలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



సీతంపేట జూలై 30 (ఎల్లో సింగం)
ప్రపంచ ఆదివాసీ దినోత్సవంఆగస్టు 9నఘనంగావహించాలనిపాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఐటిడిఎ పిఒసి. యశ్వంత్ కుమార్ పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన ముందస్తుఏర్పాట్లపై బుధవారం స్థానిక ఐటిడిఎలో ఎమ్మెల్యే, గిరిజన సంఘాలనాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో సమన్వయ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలన్నారు. ఉత్సవాలకు దూర ప్రాంతాలనుంచి వచ్చే ప్రజల కోసం రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉత్సవంలోఐటిడిఎకు సంబంధించిన వివిధ అభివృద్ధి పథకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలనిసంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా గిరిజన కళలుప్రతిబింబించాలన్నారు. గిరిజనుల్లో అన్ని జాతులకు సంబంధించిన నృత్యాలకుౕ పాతినిధ్యం కల్పించాలన్నారు. శోభాయాత్రలో అధికారులు, గిరిజననాయకులు సమన్వయంతో కొనసాగాలని సూచించారు. ఈ దినోత్సవాన్ని పార్టీలకుఅతీతంగా నిర్వహించాలన్నారు. గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలన్నారు. ఉత్సవాలకు దూర ప్రాంతాలనుంచి వచ్చే ప్రజల కోసం రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉత్సవంలోఐటిడిఎకు సంబంధించిన వివిధ అభివృద్ధి పథకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలనిసంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా గిరిజన కళలుప్రతిబింబించాలన్నారు. గిరిజనుల్లో అన్ని జాతులకు సంబంధించిన నృత్యాలకుౕ పాతినిధ్యం కల్పించాలన్నారు. శోభాయాత్రలో అధికారులు, గిరిజననాయకులు సమన్వయంతో కొనసాగాలని సూచించారు. ఈ దినోత్సవాన్ని పార్టీలకుఅతీతంగా నిర్వహించాలన్నారు.ఈ ఉత్సవంలో అన్ని మండలాల నుంచి ప్రజలప్రాతినిధ్యం ఉండేలా చూడాలన్నారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకుతాగునీరు, భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకొండడిఎస్పి ఎం. రాంబాబు, ఎపిఒ జి. చిన్నబాబు, పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పడాల భూదేవి, ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, గిరిజన సంఘంనాయకులు బి.తేజేశ్వరరావు, బిడ్డక శ్రీనివాసరావు, కె.కాంతారావు,బి.లక్ష్మీనారాయణ, సర్పంచులు కళావతి, సుందరమ్మ, వివిధ పార్టీ నాయకులునిమ్మక కాంతారావు, బి జయలక్ష్మి, సవర తోట మొఖలింగం ఆర్ట్స్ కోఆర్డినేటర్శంకర్రావు, వెలుగు సంస్థ డైరెక్టర్ సంజీవరావు, ఎఒ సునీల్, డీడీ అన్నదొర, ఇఇకుమార్, పిహెచ్ ఒ గణేష్, ఇతర అధికారులు, వివిధ గిరిజన సంఘాలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పార్లమెంట్ కఠిన చట్టం చేయాలి

**- మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన, దౌర్జన్యం చేసిన మహిళలకు రక్షణ కల్పించేందుకు పార్లమెంట్ ప్రత్యేకమైన, కఠిన చట్టం తీసుకువచ్చి శిక్షించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.టిడిపి శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన దుర్మార్గపు వ్యాఖ్యల గురించి, ఆంధ్రప్రదేశ్ లో అధికారపార్టీ మహిళా ప్రజా ప్రతినిధులపై వై ఎస్ ఆర్ సి పి నాయకులు చేస్తున్న అసభ్య, అనుచిత పదజాలం పై బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. స్త్రీలపై దౌర్జన్యం ఇక సహించేది లేదని, న్యాయం తక్షణమే జరగాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు మహిళలను గౌరవిస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్ట సభల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని, అయితే మహిళలకు రక్షణగా పార్లమెంట్ ద్వారా కఠిన చట్టంతెచ్చి మహిళలను కించ పరిచినా, దౌర్జన్యం చేసినా, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికీ వెంటనే కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. మొదటగా జన్మనిచ్చింది కూడా మహిళా అని మరువరాధాని పురుషులను కోరారు. ఏ రంగాలలో మహిళలు తక్కువ కాదని, మానసికంగా మహిళలు బలవంతులని, దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. న్యాయ స్థానాల్లో, కార్యనిర్వాహక వర్గంలో, రాజ్యాంగ నిర్మాణంలో, అన్ని చట్ట సభల్లో, దేశ ప్రగతిలో మహిళలు తమ ప్రతిభను, శక్తి సామర్థ్యలను చూపిస్తున్నారని, ప్రజాస్వామ్యం శక్తి వంతం చేయడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని




ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చారు. పురుషుల కంటే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అనేక సందర్భాల్లో నిరూపణ అయింద న్నారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా, ఒక తల్లిగా మహిళలపై జరుగుతున్న భౌతికంగా, మానసిక దాడులను, అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నిశ్శబ్దంగా భరించకూడదని, ప్రత్యేకించి ప్రజా జీవితంలో ఉన్న మహిళలపై అసభ్య పదజాలం వాడకుండా కట్టడి చేయాలని తాను పార్లమెంట్ దృష్టికి అనుమతితో తీసుకొని వచ్చానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశమైన సీఐ షణ్ముఖరావు

**- ఆడపిల్లలపై జరిగే దాడులను నియంత్రించేందుకు ప్రతి తరగతి గదిలో శక్తి వారియర్స్ టీం ఏర్పాటు చేయాలి,**

**- ఆ టీం ల పర్యవేక్షణ స్వయంగా పోలీస్ శాఖ కనుసన్నుల్లో ఉంటుంది,**





శృంగవరపు కోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 30 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికలపై ఎటువంటి అఘాయిత్యం జరగకుండా పాఠశాలలు కళాశాలపై ప్రత్యేక నిఘ ఉంచాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వకిల్ జిందాల్, ఆదేశాల మేరకు బుధవారం కొత్తవలస సీఐ షణ్ముఖరావు, మండలంలో గల ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మరియు ప్రధాన ఉపాధ్యాయులతో తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించ రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు మరియు కాలేజీల్లోనూ చదువుతున్న ఆడపిల్లల భద్రత కోసం జిల్లా ఎస్పీ వకీల్ జిందాల్, ఆదేశాల మేరకు ప్రతి తరగతి గదిలో ఒక శక్తి వారియ రు ఏర్పాటు చేయాలని ఆటీంలను స్వయంగా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుందని ఎప్పటికప్పుడు ఆటీంతో పాటు పోలీస్ సిబ్బంది స్కూల్, కాలేజీ లను సందర్శిస్తాయి అని అలాగే ఆడపిల్లల భద్రత నిమిత్తం సెల్ఫ్ డిఫెన్స్ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున పాఠశాలలు మరియు కళాశాలల్లో ఉన్న ఆసక్తి గల యువకులను ఎంపిక చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## విజయనగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంకట నరసింగరావు



విజయనగరం

ఈరోజు విజయనగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ కర్రోతు వెంకట నరసింగరావు కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు , పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మాతా బుజ్జి , 41వ డివిజన్ యువత పెనుమత్స మణికంఠ రాజు

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు




సీతంపేట జూలై 30 (ఎల్లో సింగం)

కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పోలీసు వారిఅవగాహన సదస్సు.... పాలకొండ పట్టణపోలీస్ శాఖ వారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో మాదక ద్రవ్యాలనియంత్రణ, వాటి వలన కలిగేదుష్పరిణామాలు గురించి శక్తి టీం ఇన్చార్జ్,ఏ.ఎస్. ఐ. ఆర్ సురేష్ కుమార్ నేతృత్వంలోపోలీస్ శాఖ వారు అవగాహన కల్పించారు...విద్యార్థి దశ చాలా కీలకమని ఈ సమయంలోవారు చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉండాలనిగంజాయి మొదలగు మత్తు పదార్థాలకుదూరంగా ఉండాలని వాటి వలన కలిగేఅనర్థాలు గురించి వివరించారు.. సెల్ ఫోన్లో అమ్మాయిలకు శక్తి యాప్ గురించి, ఎస్ ఓ.ఎస్ బటన్ గురించి వివరించారు.. ఆపదసమయాల్లో శక్తియాప్ ఆయుధముగా సెల్ ఫోన్లో అమ్మాయిలకు శక్తి యాప్ గురించి, ఎస్ ఓ.ఎస్ బటన్ గురించి వివరించారు.. ఆపదసమయాల్లో శక్తియాప్ ఆయుధముగా ఉపయోగపడుతుందని తెలియజేశారు..1930,1098,112 తదితర టోల్ ఫ్రీ నెంబర్ గురించివివరించారు సెల్ ఫోన్లో ఫోటో మార్కింగ్,మహిళల భద్రతపై, సైబర్ నేరాలపై అవగాహనకలిగించారు.. ఈ కార్యక్రమంలో కళాశాలఎన్.ఎస్.ఎస్. వెలమల అప్పారావు,వెంకటరమణ విజయరాజ్, మాణిక్యరాజతదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లిలో సుపరిపాలనకు తొలిఅడుగు

## 65, 66 బూత్ ల పరిధిలో ఇంటింటికీ టీడీపీ నేతలు

చల్లపల్లి :జులై 30::ఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం చల్లపల్లిలో 65, 66 బూత్ ల పరిధిలో జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేసి ఆగస్టు 15వ తేదీ నుంచీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడి పాముల స్వప్న, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, నేతలు మోర్ల ప్రసాద్, షేక్ నబీఘోరి, అంబటి భువనేశ్వరరావు, వేముల హరికృష్ణ, షేక్ జాబీర్, షేక్ ఇబ్రహీం. కోట సత్యనారాయణ, బి.కనకదుర్గ, బోలెం నాగమణి, కుంభా కృష్ణ, దిల్షాద్ నజరానా, పఠాన్ జిలానీ, బెల్లంకొండ పోతురాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణ సాయి మీల్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్

నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం మెయిన్ బజార్ శివాలయం రథం సెంటర్నందిగామ పట్టణం మెయిన్ బజార్ శివాలయం రథం సెంటర్ నందు మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి కూటమినేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన పూర్ణ సాయి మీల్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , కూటమినేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన పూర్ణ సాయి మీల్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ,ఈ మేరకు పూర్ణ సాయి మీల్స్ రెస్టారెంట్ యాజమాన్యంపూర్ణ సాయి మీల్స్ రెస్టారెంట్ యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజలకిచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

**-భవిష్యత్తులో ఇంకా మెరుగైన సుపరిపాలన అందిస్తాం**

**-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం, జూలై 30 :
ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్కహామీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరింతగా మెరుగైన సుపరిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం రామచంద్రపురం రూరల్ లోని తాళ్లపొలం,ఉట్రుమిల్లి గ్రామాల్లో ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం వివరించారు. ప్రజల యొక్క అభిప్రాయాలు తెలుసుకొని మై టిడిపి యాప్ లో వివరాలు పొందుపరిచారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు చేస్తూ, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించా మన్నారు. ఆగస్టులో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రవేశం హామీలు నెరవేర్చుతున్నామన్నారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండేలా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. మంత్రి సుభాష్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికి, హారతులు పట్టారు. కూటమి ప్రభుత్వ పాలన బాగుంది అంటూ కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, డీసీలు, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్రంగి కార్మికులకు అండగా ఉంటా.. ఆదుకుంటా..

**- ఏ సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయండి**

**- కార్మికుల సంక్షేమానికి నా తొలి ప్రాధాన్యత**

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



అమలాపురం, జూలై 30:
రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే వడ్రంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్(వడ్రంగి)అసోసియేషన్ 8వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవసభ అమలాపురం వాసర్ల గార్డెన్స్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వడ్రంగి మేస్త్రిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఏ కార్మికుడికి కష్టం వచ్చినా నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని నిండు సభలోనే తన ఫోన్ నెంబర్ను కార్మికులకు ఇచ్చారు. వడ్రంగి పని చక్కటి వృత్తి నైపుణ్యంతో కూడుకున్నదని, పనికి తగిన వేతనం, వారి జీవన విధానం మెరుగు పడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలలనుండి, ఆయా జిల్లాల,మండలాల అధ్యక్షులు హాజరై నూతన అధ్యక్షుడి, కమిటీ కార్యవర్గ సభ్యులును ఎన్నుకొని ప్రమాణస్వీకరాలు చేశారు. రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాటికొండ రంగబాబు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గణాల సత్యసాయి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ దృష్టికి వడ్రంగి కార్మికులు, మేస్త్రులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగా కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వడ్రంగి మేస్త్రుల అసోసియేషన్ కు ఉమ్మడి జిల్లాలో భవనం ఉండేదని, కోనసీమ జిల్లాలో కూడా కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరటంతో వడ్రంగి అసోసియేషన్ బిల్డింగ్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల విజ్ఞప్తి మేరకు వడ్రంగులకు ప్రత్యేక కార్పొరేషన్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

## సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ,రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం



భద్రాద్రి కొత్తగూడెం జులై 30 (ఎల్లో సింగం ప్రతినిధి
గార్ల మండలంపర్యేటనలో భాగంగా కిష్టారం గ్రామ పరిధిలో గల క్రిష్ణ తారా పంక్షన్ హల్ నందు మండల పరిధిలో గల లబ్ధిధారులకు కళ్యాణ లక్ష్మీ,సిఎంఆర్ఎఫ్,రేషన్ కార్డుల పంపిణికి ముఖ్య అతిధిగా హజరై పంపిణి చేసిన లిఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య

## పోల్ల సచివాలయం లో పి 4 గ్రామసభ




సీతంపేట జూలై 30 (ఎల్లో సింగం)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి 4 ప్రధాన లక్ష్యమని పోల్ల సచివాలయం డీడీవో అప్పాలసూరి తెలిపారు.. సీతంపేట మండల పోల్ల సచివాలయం పరిధిలో గల మూడు పంచాయతీల ప్రజలతో బుధవారం పి 4 గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు %ూ%4కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. గ్రామాల్లో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు %ూ%4కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు ఆరిక గంగరాజు బిడ్డిక అప్పారావు సీతారాం మాజీ ఎంపీటీసీ మండంగి ప్రకాశం కె రాము మంగయ్య మరియు సచివాలయం సిబ్బంది కె మహీశ్వరీ శ్రీనివాస్ సునిత ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన

**పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి జానకీ రాం**



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
బొబ్బిలి గ్రామాలలో మానవ అక్రమ రవాణా సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి జానకీ రాం తెలిపా రు. బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మానవ అక్రమ రవాణా యొక్క వివిధ రూపాలు, వాటి పరిణామాలు మరియు అటువంటి నేరాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మానవ అక్రమ రవాణా గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. అక్రమ రవాణాకు గురైన వ్యక్తులను గుర్తించడం మరియు సహాయం అందించడం. అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుఅక్రమ రవాణాకు గురైన బాధితులకు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈసమస్యను పరిష్కరించడానికి వివిధ ప్రభుత్వ మరియు ఎన్జీవో లతో కలిసి పనిచేయడం మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ఆనందరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా వెంకటనరసింగరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు





విజయనగరం ఎల్లో సింగం న్యూస్

విజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నర్సింగరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున మరియు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మాతా బుజ్జి

## పారిశుద్ధ్య కార్మికులకు,నాలుగో తరగతి సిబ్బందికి యూనిఫామ్ పంపిణీ చేసిన: మున్సిపల్ చైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం

పారిశుద్ధ్య కార్మికులకు , నాలుగో తరగతి సిబ్బందికి యూనిఫామ్ , కొబ్బరి నూనె, సబ్బులను పంపిణీ చేసిన: మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనలతో పురపాలక శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగురూ నారాయణ ఆదేశాలతో స్వచ్ఛ నందిగామ కోసం కష్టపడుతున్న కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కూడదని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాలతో శాశ్వత సిబ్బంది కార్మికులకు యూనిఫామ్, కొబ్బరి నూనె, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు , సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు .

## నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి



బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ బుదవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీడీపీఓ జె. విజయలక్ష్మి, సూపర్ వైజర్ ఎన్. ప్రభావతి లు పాల్గొని మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్రను పిల్లల ఆరోగ్యం, విద్య, మరియు మానసిక అభివృద్ధికి అంగన్‌వాడీలు కీలకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా మన గ్రామ చిన్నారులకు మంచి ఆహారం, ఆరోగ్య సేవలు ప్రాథమిక విద్య అందించడానికి కృషి చేస్తున్నామని ఇది వారి భవిష్యత్తు కు పునాది కావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రౌతు తిరుపతిరావు, కృష్ణాపురం సర్పంచ్ గంట సింహాచలం, మాజీ సర్పంచ్ కనిమెరకల రమణమూర్తి,అంగన్వాడీ టీచర్లు బొద్దల రాధ, పాలకొండ అన్నపూర్ణ, హెల్పర్ లు జ్యోతి, పుష్ప, పంచాయతీ కార్యదర్శులు సింహాచలం, రవి, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

## వైసీపీ కార్యకర్తల ఇళ్లకు కాదు.. సామాన్యుల వద్దకు వెళ్లండి

### -కూటమి ప్రభుత్వ పని తీరు ఏంటో చెబుతారు
### -వైసీపీ సరికొత్త నాటకాలపై టీడీపీ నాయకుల ఆగ్రహం




వైసీపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం కాదు సామాన్యుల వద్దకు వెళ్తే కూటమి ప్రభుత్వ పాలన గురించి చెబుతారని వైసీపీ నాయకులకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ సూచించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుయువత నాయకులతో మీడియాతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైసిపి నాయకులు కొత్త రకం నాటకాలకు తెర లేపారన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలు మోసం చేశారు కాబట్టే టీడీపీకి అధికారం ఇచ్చారని.. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఏ ఇంటికి వెళ్లినా తల్లికి వందనం అందుతోందని చెబుతున్నారన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. ప్రజల అభిమానం చొరగొన్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తాము వెళ్తున్నామని.. వైసిపి వారు మాత్రం ఆ పార్టీ నాయకుల ఇళ్లకు మాత్రమే వెళు_న్నారన్నారు. వైసీపీ పార్టీ నాయకుల ఇళ్లకు ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. మీరు జగన్ ఫోటోలతో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఇస్తే.. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, స్కూల్ యూనిఫాం లు అందించారన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు చెప్పే మాటలు ఎవరూ నమ్మడం లేదని.. కొన్ని చోట వారికి అవమానాలే ఎదురవుతున్నాయని సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శివకృష్ణ, తెలుగుయువత నాయకుడు శశి భూషణ్ లు పాల్గొన్నారు.

## మండల స్పెషల్ ఆఫీసర్ ఫెర్టిలైజర్ షాపులు గూడంల తనిఖీ

### స్టాక్ బుక్ రికార్డులను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 30



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ మరియు కొత్తవలస మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. అన్నపూర్ణ,జిల్లాకలెక్టర్ బి.ఆర్.అంబే ద్కర్, ఆదేశాల మేరకు బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి కె.వి.రాంప్రసాద్, తో కలిసి ఫెర్టిలైజర్ షాపులు మరియు గోడౌన్లలో ఉన్న నిల్వలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు ఖరీఫ్ సీజన్ లో ఎటువంటి కృత్రిమ ఎరువుల కొత్త సృష్టించిన , ఎక్కువ ధరకు అమ్మిన తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎప్పటికప్పుడు రికార్డులను మెయింటైన్ చేయాలని ప్రతిరోజు స్టాక్ నిలువలు రికార్డుల్లో నమోదు చెయ్యాలని, ఎరువుల నిల్వలు మరియు ధరల వివరాలను నోటీసు బోర్డు లో పొందుపరచాలని నిర్వాహకులకు ఆదేశించారు. రైతులు ప్రతి కొనుగోలుకు సరియైన బిల్లు తీసుకోవాలని, ఎవరైనా అధిక మొత్తంలో వసూలు చేసినట్లయితే వ్యవసాయ శాఖ వారి దృష్టికి తీసుకు రావాలని రైతులు నానో యూరియా డీఏపి వాడాలని సూచించారు.

## మాతృశిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యత

### 100 మంది గర్భిణీలకు పౌష్టికాహార పంపిణి చేసిన రోటరీ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.,

మాతృ శిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యతని ఐసీడీఎస్ పీఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం స్థానిక సంఘవీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో బొబ్బిలి రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, శివకాంత్ ,కోశాధికారి డేవిడ్ జె విక్టర్ ఆధ్వర్యంలో తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా 100 మంది గర్భిణీ స్త్రీలు కు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం, సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు, రోటరీ సంస్థ కూడా వారి ఆరోగ్య సంరక్షణలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని అన్నారు. ప్రత్యేక అధిగా హాజరైన రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మాతృ శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలసి అనేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. పోలియో నిర్మూలనంలోరోటరీ ఎనలేని కృషి చేస్తున్నదని ఇప్పటికే 99.9 శాతం పోలియో రహిత ప్రపంచాన్ని ఆవిష్కరించిందని అన్నారు. యు హెచ్ సి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రసవించే నెల వరకు డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. అనంతరం హాజరైన 100 మంది గర్భిణీలకు 25 వేలు విలువైన ఖార్జురాలు, వేరుశనగ ఉండలు, బత్తాయిలు,జామ కాయలు తదితర ఆహారాన్ని బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్ లు సురేష్, సత్యన్నారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు , యు హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకే పీ4,సీఎం నిర్దేశించిన లక్ష్యసాధనకు కృషి

**- పీ4 విధానంపై సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**- నిడదవోలు నియోజకవర్గంలో 192 మార్గదర్శులు ముందుకు వచ్చారని, ఒక్క నిడదవోలు రూరల్ మండలంలోనే 2137 బంగారు కుటుంబాలు గుర్తించామన్న మంత్రి దుర్గేష్**

**- సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయం, పీహెచ్ సీని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి కందుల దుర్గేష్..విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరికలు జారీలి**

**- ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూచన..అధికారుల పనితీరు బాగుందని ప్రశంసలు**



నిడదవోలు, ఎల్లో సింగం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించిన లక్ష్య సాధన కోసం కృషి చేసి నిడదవోలు నియోజకవర్గంలో పీ4 విధానాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.బుధవారం నిడదవోలు సమీపంలోని సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో పీ4 విధానంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయాన్ని మంత్రి దుర్గేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అధికారుల పనితీరు బాగుందని ప్రశంసించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా చేరవేయాలన్న సత్సంకల్పంతో పాలన వ్యవస్థను ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులను ఎంత మేర అనుసంధానించారన్న అంశంపై సమీక్షించామన్నారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజక వర్గంలో 192 మార్గదర్శులు ముందుకు వచ్చారని, ఒక్క నిడదవోలు రూరల్ మండలంలోనే 2137 బంగారు కుటుంబాలు గుర్తించామని మంత్రి దుర్గేష్ వివరించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలో మరింత మంది మార్గదర్శులను, బంగారు కుటుంబాలను గుర్తించి, అనుసంధానించి ఆగస్టు 8వ తేదీన పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ఒక సమావేశం నిర్వహించి వారి అవసరాలు తెలుసుకొని పరిష్కరించేలా కార్యాచరణ తయారు చేస్తామన్నారు. పేదరిక నిర్మూలన కోసం ఎవరైనా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవచ్చని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 విజన్ ప్రణాళికలో భాగంగా సమూలంగా, శాశ్వతంగా పేదరికం నిర్మూలించాలన్న బలమైన లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్ నర్ షిప్ (పీ4) విధానానికి సంకల్పించారని తెలిపారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు అనే విధానంతో సమాజంలో పేదరికాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించి పేదరికం లేకుండా చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ఎప్పటికప్పుడు పీ4 విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించి తమకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు భాగస్వాములై సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎంత మంది బంగారు కుటుంబాలను గుర్తించామో తెలుసుకొని వాటి సంఖ్య మరింత పెంచాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రస్తుతం నిర్దేశించిన ప్రామాణికాల ప్రకారం మరిన్ని బంగారు కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగులంతా బాగా కష్టపడి సీఎం లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. సమిశ్రగూడెం పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి దుర్గేష్..విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరికలు జారీ అనంతరం రాత్రిపూట ఆస్పత్రి మూసివేస్తున్నారన్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని సమిశ్రగూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి దుర్గేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీలో ఎంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారు, అత్యవసర వైద్య సేవలు రోగులకు ఏ మేర అందుతున్నాయన్న అంశంపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ తరహా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు.

# కుట్టు మిషన్ల ను పరిశీలించిన అబ్దుల్ అజీజ్

**- కుట్టు మిషన్ల నాణ్యత పనితీరు పరిశీలన.**

**- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**



ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో త్వరలో నెల్లూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా కుట్టుమిషన్ ల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ముస్లిం మహిళలకు శిక్షణ అందించి శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయబోతున్నారు. ఇందులో భాగంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ హరనాథ పురంలోని వారి నివాసానికి పలు రకాల కుట్టు మిషన్లను తెప్పించి వాటి నాణ్యత మరియు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మిషన్ లలో పలు మార్పులను సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో నెల్లూరు జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ అందించి ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తామని, ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సర్వేపల్లి, ఆత్మకూరు, నెల్లూరు నగరం మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో ప్రారంభించబోతున్నామని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

కూటమి ప్రభుత్వం రైతులకు ఇవ్వనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఎటువంటిసాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.బి ఆర్ అంబేద్కర్ ను బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కోరారు. బుధవారం ఎమ్మెల్యే బేబినాయన జిల్లా కలెక్టర్ డా.బి ఆర్ అంబేద్కర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా చూడాలన్నారు.అలాగే బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి పూర్తి మౌలిక సదుపాయాల కల్పన మరియు త్రాగునీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ తో చర్చించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకొని సహకరించాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. ఈ సమస్యలు పై జిల్లా కలెక్టర్ సాను కూలంగా స్పందించి అన్నదాత సుఖీభవ పథకం అమలులో సూచనలను పరిగ ణనలోకి తీసుకుంటా మని మరియు బొబ్బిలి నియోజకవ ర్గ మౌలిక సదుపాయాల కల్పనలో తమకు పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే బేబినాయన కు తెలిపారు.

# ప్రజారోగ్యమే ధ్యేయంగా పనిచేయాలి

**- పేద ప్రజలకు నాణ్యమైన ఉచితవైద్యం అందాలి**

**- ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశంలో ఎం.ఎస్.రాజు వ్యాఖ్య**



మడకశిర :ఎల్లో సింగం

వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో పనిచేసే వారు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు కోరారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మడకశిర ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు.మడకశిర ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.....పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ వైద్యశాలల్లో అందాలి. ఏ పేదవాడు వైద్యం అందక ఇబ్బందిపడకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లు, సిబ్బందిదే. రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలు అన్నీ అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో వైద్యారోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు పెద్దపీట వేశారు..పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ వైద్యశాలల్లో అందాలి. ఏ పేదవాడు వైద్యం అందక ఇబ్బందిపడకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లు, సిబ్బందిదే. రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఆసుపత్రులకు అవసరమైన సదుపాయాలు అన్నీ అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో వైద్యారోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు పెద్దపీట వేశారు. గ్రామీణ ప్రజలకు నిత్యం వైద్యం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వైద్యారోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు రాజకీయ నేతలు అధికారులు సంతాపం

**పుష్పాంజలి ఘటించిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలువురు ప్రముఖులు**



పాకాల జూలై 30/ఎల్లో సింగం

తిరుపతిజిల్లా, చంద్ర గిరి నియోజక వర్గం, పాకాల మండలం ఆదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివరి వారిపల్లిలో బుధవారం ఉదయం కీ. శే. శ్రీమతి పులివర్తి లక్ష్మీభారతి సంతాపసభ నిర్వహించాము. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొని మా తల్లి పుష్పాంజలి ఘటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, తర్పణం వదిలి తల్లి రుణం తీరుస్తూ భావోద్వేగంతో నివాళులు అర్పించారు.

# నందిగామలో కాలువ పూడికతీత పనులకు శంకుస్థాపన

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, జులై 30, ఎల్లో సింగం.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో కాలువ (షిల్ట్) పూడికతీత పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూటమి నేతలు కలిసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ కాలువ పూడికతీత పనులు కీలకమైనవని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. "పట్టణంలో శుభ్రత, పరిశుభ్రతను మెరుగు పరచడంతో పాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందుకు ఈ పనులు దోహదపడతాయి. ప్రజల సౌకర్యం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది," అని ఆమె అన్నారు. ఈ పనులకు రూ.15 లక్షల నిధులను ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) ద్వారా మంజూరు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవ రాజ్, స్థానిక కూటమి నేతలు, అధికారులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పనులు పూర్తయితే, నందిగామలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడడంతోపాటు, పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారనుంది. ఈ కార్యక్రమం స్థానికుల నుండి సానుకూల స్పందనను రాబట్టింది.

# విజయవంతంగా జిఎస్ఎల్వీ ఎఫ్ 16 నిస్సార్ ఉపగ్రహం

- విజయ పరంపర నడుమ శ్రీహరికోట
- భారత్ అమెరికా సంయుక్తంగా ప్రయోగం
- శ్రీహరికోట శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు
- ఆనందోత్సాహాల నడుమ షార్ శాస్త్రవేత్తలు

**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ జూలై 30**
బుధవారం సాయంత్రం ఐదు గంటల 40 నిమిషాలకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట ఒకటో ప్రయోగ వేదిక నుండి అమెరికా భారత్ సంయుక్తంగా నిర్వహించిన జిఎస్ఎల్వీ ఎఫ్ 16 ద్వారా నిస్సార్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి ప్రయోగించడం జరిగినది. ఈ ఉపగ్రహమును అమెరికా భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థలు సంయుక్తంగా చేపట్టిన(నిస్సార్) నాసా ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ ఉపగ్రహం ప్రత్యేకత ఇది. మూడు దశలలో విజయవంతంగా నిర్ణిత కక్ష్యలోకి దూసుకోవడం జరిగినది. ఇది ఒక ట్రక్కు పరిమాణంలో ఉండి 2393 కిలోల బరువున్న నిస్సార్ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్ వి ఎఫ్ 16 రాకెట్ ద్వారా నింగిలోకి పంపనన్నారు.ఈ ఉపగ్రహం భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో సూర్యావర్తనం కక్షలో పరిభ్రమిస్తూ పరిశీలిస్తుంది దీనిలో నాసా కు చెందిన ఎల్ బ్యాండ్ మరియు ఇస్రోకు చెందిన ఎస్ బ్యాండ్ రాడార్లు రెండింటి డేటాను సమ్మిళితం చేసి డ్యూయల్ సీక్వెన్సీ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్) దీంట్లో 12 మీటర్ల వ్యాసార్థం ఉండేటువంటి ప్రత్యేకమైనటువంటి జల్లెడ లాంటి రాడారు యాంటిన ఉంటాయి ఇలాంటి ప్రపంచంలోనే మొదటిది కావడం విశేషం.భారత్ అమెరికాకు ఈ నిస్సార్ ప్రాజెక్టులో నాసా మరియు ఇస్రోలకు సగం సగం భాగం ఉంటుంది ఇందుకు అనుకూలంగా సాటిలైట్ తయారీ డిజైన్ మరియు పరికరాలు గ్రౌండ్ స్టేషన్ కు రాకెట్ ప్రయోగం బాధ్యతలను ఖర్చులను ఇరుదేశాలు విభజించుకున్నాయి ప్రాజెక్టు మొత్తానికి 11200 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. భూమి పై జరిగే ప్రతి విషయం నిమిషాలలో తెలుస్తుంది.సమాచారం వేగవంతం అవుతుంది. ప్రమాదాలు అరికట్ట వచు నిస్సార్ ఉపగ్రహ ప్రయోజనాలు 12 రోజులకు ఒకసారి నిస్సార్ ఉపగ్రహం భూ మొత్తాన్ని స్కాన్ చేస్తుంది భూమి పొరల్లో ఏ మాత్రం సెంటిమీటర్ వ్యత్యాసం వచ్చినా గుర్తిస్తుంది పర్వతాలు మంచు పర్వతాలు విరిగి పడటం అగ్నిపర్వతాలు పేలుళ్లు భూకంపాలు రావడం లాంటి వాటిని క్షణాల్లో గుర్తిస్తుంది సముద్రాల్లో మంచు పర్వతాలు వాటి మందం అవి ఎప్పుడూ కరుగుతాయి వంటి పరిస్థితులు తెలియజేస్తుంది భూమిపై ఉన్నటువంటి అడవులు ఎంత ఉన్నాయి పంట విస్తీర్ణం ఎంత ఉంది అభివృద్ధి పచ్చదనం పర్యావరణం నీటి వనరులు నేల తేమ ఇలాంటి విషయాలను అందజేస్తుంది అని ఇస్రో ఛైర్మన్ డా" వి.నారాయణన్ తెలియజేశారు.నిస్సార్ పనివిధానం అలాగే నిస్సార్ 90 రోజుల కమిషన్నింగి కాల వ్యవధి తర్వాత మిషన్ నాసా అవసరాలు తీర్చడానికి ఎల్ బాండ్ రాడార్ తో కనీసం మూడు సంవత్సరాలు పూర్తి సైన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది ఆ తర్వాత ఇస్రో ఎస్ బ్యాండ్ రాడార్ తో ఐదు సంవత్సరములు కాలం పాటు కార్యకర్తలు కోరుతూ ఉంది దీని ప్రధాన భాగంలో నిస్సార్ ప్రధానమైనటువంటి సాంకేతికతను కలిగి ఉంటుంది ప్రధాన భాగంలో నిస్సార్ ప్రధానమైనటువంటి సాంకేతికతను కలిగి ఉంటుంది డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ ఎపర్చర్ రాడార్ సర్ రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాలు ఒకే ఫ్రీక్వెన్సీ లో పనిచేస్తాయి కానీ నిస్సార్ శక్తివంతమైన రాడార్ వ్యవస్థను కలిగి ఉంటుంది నాసా నిర్మించిన ఎల్ బ్రాండ్ రాడార్ 24 సెంటీమీటర్లు తరంగదైర్ఘ్యం కలిగి ఉంటుంది మరియు ఇస్రో అభివృద్ధి చేసిన ఎస్ బ్యాండ్ రాడార్ 12 సెంటీమీటర్ల తరంగధైర్ఘ్యం కలిగి ఉంటుందని ఆయన తెలియజేశారు.





# జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.



## పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 (ఎల్లో సింగం ప్రతినిధి : కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఉన్న గౌరవ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనన్న గారి క్యాంపు కార్యాలయంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారి ద్వారా మంజూరు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 18 వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి దొడ్డి హైమావతి గారు లబ్ధి దారుడు బండి శివ కి చెక్కు అందచేయడం జరిగింది

## బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ వేదికగా పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యం .

### రాజ్ మహమ్మద్ జాన్ మెమోరియల్ ట్రస్ట్ -రుద్రంపూర్ వారి సౌజన్యంతో



భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 ఎల్లో సింగం ప్రతినిధి : 15-06-2025 రోజున శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ -ఖమ్మం మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో 200 లకు పైగా పేదవారు ఉచిత సేవలను పొందారు. దానిలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకోన్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం గర్వించదగ్గ విషయం. 30-07-2025 రోజున కంటి ఆపరేషన్ పొందిన పేదవారు బుదరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యానికి మరియు రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బురదలో మరుగుదొడ్లు.. వాడేదెలా ?

భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 (ఎల్లో సింగం ప్రతినిధి : రుద్రంపూర్ పాత టెలిఫోన్ ఎక్ఛేంజ్ ప్రాంతంలోని సులబ్ కాంప్లెక్స్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. బురదలో జారి పడకుండా ఉండేందుకు తాత్కాలికంగా ఎస్ఆర్టీ ఏరియాలో కూల్చివేసిన మట్టి పొడినైనా పోస్తే ఉపయోగంగా ఉంటుందని వర్తక సంఘం అధికారులను కోరింది. అంతేకాకుండా సులబ్ కాంప్లెక్స్ నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకుల్లో పూర్తిగా నాచు పేరుకుపోయిందని, వాటిని కూడా శుభ్రం చేయాలని పేర్కొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే మాతృమూర్తి శ్రీలక్ష్మి భారతి కి సంతాపం తెలిపిన జనసేన సీనియర్ నాయకుడు తాపసి మురళి రెడ్డి



పాకాల జూలై 30/ఎల్లో సింగం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మాతృమూర్తి శ్రీ!!శ్రీ!! శ్రీ లక్ష్మి భారతి ఇటీవల వైకుంఠ ప్రాప్తి పొందారు. బుధవారం పులివర్తి వారి పల్లిలోని స్వగృహమునందు జరిగిన శుభ స్వీకరణ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ%శీ% జనసేన సీనియర్ నాయకులు %ఛ% మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాతృమూర్తి లక్ష్మి భారతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించి. లక్ష్మి భారతి అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 30( ఎల్లో సింగం ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి ఫిలిం సొసైటీ అవార్డు ప్రధానం



తిరుపతి జూలై 30/ఎల్లో సింగం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్,టిటిడి బోర్డు సభ్యులు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి ఫిలిం సొసైటీ సభ్యులు తిరుపతి ఫిలిం సొసైటీ అవార్డును బహుకరించి సత్కరించారు. ఇటీవల తిరుపతి మహతి ఆడిటోరియంలో తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో అంకితం నీకే అంకితం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరవ్వాల్సి ఉండగా వ్యక్తిగత కారణాలతో తుడా చైర్మన్ హాజరు కాలేకపోయారు. ఫిలిం సొసైటీ సభ్యులు బుధవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలిసి ఆయనకు అవార్డును ప్రధానం చేసి సత్కరించారు. కళాపోషకులు డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి ఫిలిం సొసైటీ కార్యక్రమాలకు చేయూతనిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫిలిమ్స్ సొసైటీ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, వైయస్ బాబు, బుచ్చిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులు,ఎస్ .బాదుల్లా , ప్రధాన కార్యదర్శి,జి. వాసు





తిరుపతి జూలై 30/ఎల్లో సింగం సిఐటియు అనుబంధం ఆటో యూనియన్ నూతన నగర కమిటీని నేడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ 25 మందితో ఎన్నికయింది. అధ్యక్షులు ఎస్ బాదుల్లా, ప్రధాన కార్యదర్శి జి వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ గాయత్రి ఆటో స్టాండ్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రాము, రవి, కుమార్, మురగ, సహాయ కార్యదర్శులుగా ప్రసాదు, హేమాద్రి, మంజునాథ్, జెట్టీ కమిటీ సభ్యులుగా సాయి, వెంకట్ రెడ్డి, టి మురళి, రమణ, దేవరాజులు, ప్రకాష్ యాదవ్, గోపి,ఈశ్వరన్న, సుధాకర్, రామకృష్ణ, చంద్ర, రమణ నాయక్, కాలూరు క్రాస్ మురళి, ఢిల్లీ,చందు, ప్రతాప్ ఎన్నికయ్యారు.ఈ

## రామవరం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌లి బీసీ సెల్ నాయకులులి లిసత్యారాజ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 (ఎల్లో సింగం ప్రతినిధి: రామవరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సత్యరాజ్ మృతి చెందడం చాలా బాధాకరం అని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేసినారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ లో నీతి నిజాయితీ క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని ఒక సామాన్య కార్యకర్త నుంచి బీసీ సెల్ జిల్లా నాయకుడిగా ఎదిగిన సత్యరాజ్ గారు అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాల లో పాల్గొనేవారనివారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుతూ ఘన నివాళులు అర్పిస్తు ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు .ఈ కార్యక్రమం లో మల్లారపు కొమరయ్య,గుడివాడ రాము జెట్టి మోహన్ ,అచ్చు నాగరాజు , జానీ పాషా , పవన్, నజీర్ , వనం దాస్ గద్ద మోహన్, నాగరాజు , బోధన్ కనకరాజు, చారి , భాను కమల్ , నాగేశ్వరరావు , పాషా , రమేష్, శ్రీనివాస్ తదితర రామవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశమే పి 4

- పి 4 కార్యక్రమం లో నాయకులు భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం
- ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి సవితమ్మ పిలుపు ..

గోరంట్ల : జూలై 30/(ఏల్లో సింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు..అట్టడుగున కుటుంబా లను పైకి తీసుకురావడం పి4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు..గోరంట్లమండల కేంద్రం లో మంత్రి సవిత గారు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.గోరంట్ల మండలం కు చెందిన పలువురు నాయకులు వ్యాపారస్తులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి పి 4కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. మండలంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా నాయకులను అభినందించిన మంత్రి సవిత గారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ గారు, డీఎస్పీ నర్సింగప్ప గారు, డీపీఓ సమత,ఎంపీడీవో నరేంద్ర ఎమ్మార్వో మారుతి, మండలనాయకులు కార్యకర్తలుపలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు..



# చదువే మనిషికి విలువ, గౌరవం తెచ్చేది

- ప్రతి విద్యార్థి బాధ్యతగా చదువుకోవాలి
- వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం
- కూటమి పాలనలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- ప్రభుత్వం అందించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి
- విద్యార్థులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సూచన...

మడకశిర : జూలై 30/(ఏల్లో సింగం)

సమాజంలో వ్యక్తికి విలువ, గౌరవాన్ని పెంచే శక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు అన్నారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్కూలు కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. వారికి అందుతున్న సదుపాయాలు, వసతులు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం పై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వైసీపీ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోయింది, విద్యారంగాన్ని జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో విద్యారంగం గాడిన పడింది. ఈ సంవత్సరం ఇంటర్, పదోతరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడంతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కూడా అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, పుస్తకాలు, స్కూలు బ్యాగు, బూట్లు, సాక్సులు పంపిణీ చేసింది. మధ్యాహ్న భోజనం పథకంలో అమలు చేసే మెనూను మెరుగుపర్చారు. విద్యార్థులందరూ ప్రభుత్వం అందించే సదుపాయాలన్నింటినీ సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకోవాలి. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదువుకుని, ఉన్నతస్థానాలకు వెళ్లాలి. అప్పుడు తమ తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు, స్థాయి లభిస్తుందని ఎమ్మెల్యే విద్యార్థులకు వివరించారు. తాము బాగా చదువుకుంటామని ఎమ్మెల్యేకు విద్యార్థులు చెప్పడంతో ఎమ్మెల్యే సంతోషించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సినీ నటులు రఘు, టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.






## రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

## ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 30

:వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామ కిసాన్ డ్రోన్ సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు మల్లేపల్లి గ్రామానికి చెందినశ్రీరామ కిసాన్ సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలనుప్రోత్సహించడానికి రాష్టానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర



రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, మండల అధికారి రెడ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఇప్పటికే రెండు డ్రోన్లు అందించామని ఇంకా 3 అందుబాటులోకి వస్తున్నాయని ఆసక్తి గల రైతులు మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ లక్ష్మణరావు, పో తుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాటేపల్లి భద్రరావు, కొల్లు త్రిమూర్తులు, మురళి రాజు, బద్ది సురేష్, శ్రీరామ కిసాన్ లోన్ సిహెచ్ గ్రూప్ కన్వీనర్ డి పార్వతి, కో కన్వీనర్ వి సుహాసిని, గ్రూప్ సభ్యులు డి రత్న భద్రం, కే భద్ర రావు, డి భద్రరావు, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభయ భవిత.

కుప్పం: జూలై 30/(ఏల్లో సింగం)



అభయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ టి వి రమణ ఈ రోజు శాంతిపురం మండలం మఠం గ్రామం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరీషత్ ఉన్నత పాఠశాల లో నందు అభయ భవిత అవగాహన కార్యక్రమం ద్వారా ఆడపిల్లలు పట్ల సమాజంలో జరుగున్న దాడులు, అవమానాలు, అత్యాచారాలు పట్ల ఉదాహరణలతో కార్యక్రమం ప్రారంభించి జీవితం మనదే - జీవమూ మనదే అని చెప్తూ అప్రమత్తం, భద్రత సామాగ్రి, సహాయం కోరడం, అనుచిత స్పర్శ, ఎలాంటి విషయంలో ప్రతిఘటించటం, సహాయ నంబర్లకు ఫోన్ చేయడం వంటి విషయాలు క్షున్నంగా చెప్పడం సునాయసంగా పిల్లలు నేర్చుకున్నరని కాలేజి లెక్చరర్స్ ఉన్నత పాఠశాల ఉపాధ్యయులు మహిళా సిబ్బంది తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ చైర్మన్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుప్పం నియోజకవర్గ చైర్మన్ ఎం. శివాజీ ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా వైస్ చైర్మన్ శరవణ కె 24 న్యూస్ ఛానల్ ఏపీ ఇన్చార్జ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in